# ఎల్అండ్‌టీ మెట్రోతో మనయాత్రి ఒప్పందం

● లాస్ట్ మైల్ కనెక్టివిటీని సద్వినియోగం చేసుకోవాలి ● మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్ర జ్యోతి): లాస్ట్‌మైల్ కనెక్టివిటీని మెట్రో ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సూచించారు. శుక్రవారం టీ హబ్‌లో ఎల్అండ్‌టీ, మెట్రోతో కలిసి మనయాత్రి సంస్థ లాస్ట్‌మైల్ కనెక్టివిటీ అంశంపై పరస్పర ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ మెట్రోస్టేషన్ల నుంచి గమ్యస్థానాలకు త్వరగా చేరుకునేందుకు లాస్ట్‌మైల్ కనెక్టివిటీ ఎంతో దోహదపడుతోందన్నారు. మనయాత్రి సంస్థ మెట్రో ప్రయాణికులకు తక్కువ ధరతో రవాణా అందించాలని కోరారు. మనయాత్రి సంస్థ కోఫౌండర్, సీఈవో ముగిజన్ సెల్వన్ మాట్లాడుతూ నగరమంతటా లాస్ట్‌మైల్ కనెక్టివిటీని విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా, టీహబ్ భాగస్వామ్యంతో ప్రారంభమైన మనయాత్రి వివిధ నగరాల్లో అర్బన్ మొబిలిటీని విజయవంతంగా నిర్వహిస్తోంది.



ఒప్పందం చేసుకుంటున్న ఎల్అండ్‌టీ ఎండీ